- ఏఐ రాకతో గంటకు 24మంది టెకీలపై వేటు!
- ఖర్గే ప్రధాని అభ్యర్థిత్వంపై కూటమిలో చిచ్చు
- సిగరెట్ పీకలనుంచి బయో ఇంధనం తయారీ
- హిందూ మతం ఫ్రాడ్: ఎస్పీ నేత స్వామిప్రసాద్
- వచ్చే నెల 1న ఇస్రో ఎక్స్‌పోశాట్ ప్రయోగం

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




ఫొగాట్ అవార్డులు
## వాపస్
**బజరంగ్, వీరేందర్‌సింగ్ బాటలో వినేశ్ నిరసన**

**ఖేల్‌రత్న, అర్జున పురస్కారాలు వెనక్కి..**


› 10 **ప్రధాని మోదీకి లేఖ**


బుధవారం WEDNESDAY 27.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 10+8+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 202 ‖ వెల (Price) రూ.6.50 | పాడ్యమి

బుధవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 5-50. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పూర్తి. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 11-28 వరకు. వర్జ్యం: ఉదయం 7-09 నుంచి ఉదయం 8-50 వరకు. రాహుకాలం: పగలు 12-16 నుంచి పగలు 1-39 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-54 నుంచి పగలు 12-39 వరకు. అమృతకాలం: పగలు 1-00 నుంచి పగలు 2-41 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రధాని మోదీతో మంగళవారం భేటీ అయ్యారు. పరిపాలనాబాధ్యతలు చేపట్టాక వారిరువురు ప్రధానిని కలవడం ఇదే తొలిసారి.

# ఆర్థికంగా ఆదుకోండి

**పెండింగ్ నిధులిచ్చి విభజన హామీలను నెరవేర్చండి**

**'పాలమూరు-రంగారెడ్డి'కి జాతీయ హోదా ఇవ్వండి**

**సాగు, విద్య, వైద్యరంగం బలోపేతానికి సహకరించండి**

**ప్రధానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి వినతి**

**ఢిల్లీలో మోదీతో సుమారు అరగంటపాటు ఇరువురి భేటీ**

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): పెండింగ్ నిధులు ఇప్పించి, తెలంగాణను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు దక్కాల్సిన హక్కులను, హామీలను త్వరితగతిన అమలు చేయాలని విన్నవించినట్టు చెప్పారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఇద్దరు నేతలు సుమారు అరగంటపాటు ప్రధానితో వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ప్రధానితో భేటీ వివరాలను భట్టి విక్రమార్క తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వపరంగా › 2వ పేజీలో



## పెండింగ్ చలాన్లపై రాయితీ

**ద్విచక్ర వాహనాలకు 80, కార్లకు 60 శాతం**

**నేటి నుంచే అమల్లోకి..**

**జనవరి 10 వరకు గడువు**

**రవాణా శాఖ ఉత్తర్వులు** › 2

తెలంగాణ పతారకు పాతర!

# మోదీ ముందూ అప్పుల పాట

- రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చిత్రీకరించిన కాంగ్రెస్ సర్కార్
- కేసీఆర్ పాలనను దోషిగా నిలబెట్టబోయి సెల్ఫ్‌గోల్
- రాష్ట్రం దివాలా తీసినట్టుగా ఢిల్లీ వేదికగా వ్యాఖ్యలు
- విస్మయం వ్యక్తంచేస్తున్న రాజకీయ, ఆర్థిక నిపుణులు
- రాష్ట్ర పెట్టుబడులపై ప్రభావం చూపుతుందని ఆందోళన

*ఒక వ్యక్తికి అప్పు ఇచ్చేముందు.. మళ్లీ తిరిగి ఇవ్వగలిగే స్థోమత ఉన్నదో? లేదో? ఒకటికి రెండుసార్లు చూసుకుంటాం. తిరిగి చెల్లించలేరని తెలిస్తే అప్పు ఇస్తామా?*



*ఒక బ్యాంకు ఏదైనా సంస్థకు అప్పు ఇవ్వాలంటే.. దాని ఆర్థిక పరపతిని అంచనా వేస్తుంది. లాభాల్లో ఉన్నదా? నష్టాల్లో ఉన్నదా? తిరిగి చెల్లించగలదా? అని క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. సంస్థ దివాలా తీసిందని తెలిస్తే రుణం మంజూరు చేస్తుందా?*

***ఒక రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్నదని తెలిస్తేనే పరిశ్రమలు పెట్టుబడులు పెడతాయి. ఆ పరపతిని చూసే బ్యాంకింగ్, ఫైనాన్స్ సంస్థలు రుణాలిస్తాయి. కానీ.. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చెప్పుకొంటే పెట్టుబడులు వస్తాయా? రుణాలు వస్తాయా? అభివృద్ధికి అవకాశం ఉంటుందా?***

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చిన్న లాజిక్‌ను మిస్ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. పదేండ్లలోనే అన్ని రంగాల్లో అద్భుతంగా ఎదిగిందనే పేరు ప్రఖ్యాతులు తెలంగాణ సొంతం. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ పాలనను బోనులో పెట్టే క్రమంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని చెప్పేందుకు విఫల యత్నం చేసింది. శ్వేతపత్రం ద్వారా తెలంగాణ అప్పులకుప్ప అయ్యిందంటూ ప్రచారం చేసింది. ఇప్పుడు ఢిల్లీలో కూడా అదే పని చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఢిల్లీలో ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులను › 2వ పేజీలో

- గోడమీద పులి



*అసలే చలికాలం. పొగమంచు కమ్ముకున్న పొద్దున.. బద్దకంగా నిద్ర లేచి, కండ్లు నులుముకుంటూ ఇంటి బయటకు వచ్చిచూస్తే.. పిట్ట గోడ మీద పెద్ద పులి! అడుగుల దూరంలోనే నోరు తెరిచి ఎదురుపడితే ఏమనిపిస్తుంది? గుండెజారి గుప్పిట్లోకి వచ్చేస్తుంది కదూ!*

*యూపీలోని పిలిభిత్ జిల్లా అట్కోనా గ్రామస్థులకు ఇలాంటి ఒళ్లు జలదరించే అనుభవమే ఎదురైంది. అటవీప్రాంతం నుంచి రాత్రివేళ వచ్చిన ఓ పులి అక్కడి గురుద్వారా గోడపైనే నిద్రపోయింది. పొద్దున్నే ఒళ్లు విరుచుకుంటూ కనిపించడంతో గ్రామస్థులంతా హడలిపోయారు. గంటలు గడిచినా, వందలమంది వచ్చినా అది గోడపై నుంచి కదల్లేదు. శీతగాలుల మధ్య లేత ఎండకు మురిసిపోతున్నట్టు అక్కడే ఉండిపోయింది. చివరకు అటవీ అధికారులు పులిని వలలతో బంధించి, అక్కడినుంచి తరలించారు.*



## కోల్‌బెల్ట్‌లో పోలింగ్ నేడే

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

39,827 మంది ఓటర్లు

ఉదయం 7 నుంచి పోలింగ్

సాయంత్రం ఫలితాలు › 6



## తెలంగాణ ఇన్‌చార్జిగా అమిత్ షా


పార్లమెంట్ ఎన్నికల బాధ్యత అప్పగించిన బీజేపీ నాయకత్వం

28న రాష్ట్రస్థాయి సమావేశం

ఎన్నికలకు 90 రోజుల కార్యాచరణ: కిషన్‌రెడ్డి › 3

# అడుగంటిన జల విద్యుత్తు!

**రిజర్వాయర్లలో కనిష్ఠస్థాయికి నీటిమట్టాలు.. పడిపోయిన ఉత్పత్తి**




నీటి కొరతతో ఈ ఏడాది 1000 మిలియన్ యూనిట్లు కూడా దాటని విద్యుదుత్పత్తి

గత మూడేండ్లలో ఈసారే అతి తక్కువ ఉత్పత్తి

రెండేండ్ల సగటు 5,856 మిలియన్ యూనిట్లే

ఇక థర్మల్ కేంద్రాల్లో పీఎల్ఎఫ్ పెంపే శరణ్యం

హైదరాబాద్, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు ఎప్పుడూ అండగా నిలుస్తున్న జల విద్యుత్తు ఈ ఏడాది ముఖం చాటేసింది. గత మూడు సంవత్సరాల సగటుతో పోలిస్తే ఈ ఏడు ఉత్పత్తి కనీసం 18% కూడా దాటలేదు. 2021-22లో రాష్ట్రవ్యాప్తంగా 5,654.7 మిలియన్ యూనిట్లు, గత ఆర్థిక సంవత్సరంలో 6,058 మిలియన్ యూనిట్ల జల విద్యుత్తు ఉత్పత్తి జరగడంతో సగటు ఉత్పత్తి 5856.3 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. కానీ.. ఈ ఆర్థిక సంవత్సరంలోని తొలి 8 నెలల్లో కనీసం 1,000 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి కూడా జరగలేదు. నవంబర్ నాటికి ఉత్పత్తి కేవలం 987.7 మిలియన్ యూనిట్లకే (17 శాతానికి) పరిమితమైంది. ఈ ఏడాది కృష్ణా నదికి వరద రాకపోవడం, రిజర్వాయర్లలో నీటిమట్టం పడిపోవడమే ఇందుకు కారణం. దీంతో కృష్ణా నదిపైనే ఉన్న జల విద్యుత్తు కేంద్రాల్లో › 2వ పేజీలో



› 2

## జేఈఈ అప్లికేషన్లు 12.3 లక్షలు

- నిరుడితో పోల్చితే మెయిన్స్‌కు 68 వేలు అధికంగా దరఖాస్తుల రాక
- దరఖాస్తుల్లో తెలంగాణ మూడోస్థానం



› 5

## పంటల సాగుకు ఎలక్ట్రానిక్ మట్టి!

- స్వీడన్ పరిశోధకుల వినూత్న ఆవిష్కరణ
- బార్లీ మొలకలపై ప్రయోగం విజయవంతం
- 15 రోజుల్లో 50% అధికంగా పెరుగుదల

# కరోనాతో ఉస్మానియాలో ఇద్దరు మృతి

**మరణానంతరం కొవిడ్‌గా నిర్ధారణ**

**వారికి ఇతర అనారోగ్య సమస్యలూ**

**ఉన్నాయన్న సూపరింటెండెంట్**

**నివేదిక కోరిన రాష్ట్ర వైద్యశాఖ మంత్రి**

**కట్టడిపై దృష్టిపెట్టని యంత్రాంగం**

**దేశంలో ఒక్కరోజే 412 కొత్త కేసులు**

**69కి చేరిన జేఎన్1 బాధితుల సంఖ్య**



హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ)/సుల్తాన్‌బజార్: రాష్ట్రంలో మరోసారి కరోనా కలకలం సృష్టిస్తున్నది. ఉస్మానియా దవాఖానలో చనిపోయిన ఇద్దరు రోగులకు వారి మరణానంతరం వచ్చిన రిపోర్ట్స్‌లో కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పలు అనారోగ్య కారణాలతో దవాఖానలో చేరిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు రోజుల వ్యవధిలో మరణించారు. మంగళవారం వచ్చిన నివేదికల్లో ఆ ఇద్దరికీ కరోనా పాజిటివ్‌గా తేలింది. అయితే ఉస్మానియా వైద్యులు తొలుత ఒక మరణాన్ని మాత్రమే నిర్ధారించారు. మీడియా పదేపదే సంప్రదించగా.. మంగళవారం రాత్రి రెండో మరణాన్ని కూడా ధ్రువీకరించారు. అయితే వీరు ఇతర అనారోగ్య సమస్యలతో మరణించినట్టుగా ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ ప్రకటించారు. హైదరాబాద్ పాతబస్తీలోని దూద్‌బౌలి ప్రాంతానికి చెందిన ఎండీ సుభాన్(60) ఈ నెల 14న ఎడమ జఠరిక, తీవ్ర ఊపిరితిత్తుల › 2వ పేజీలో









# యాదాద్రి స్ఫూర్తి అజరామర కీర్తి

**ఆలయ స్ఫూర్తితో అయోధ్య రామ మందిర దర్వాజలు**

**బంగారు పూతతో 18 ద్వారాలు, 100 తలుపుల తయారీ**

**హైదరాబాద్ అనురాధ టింబర్ డిపోకు దక్కిన అవకాశం**

**యాదగిరిగుట్ట కళాకృతుల కారణంగానే నగరానికి ప్రాజెక్టు**

**కేసీఆర్ మహా నిర్మాణంతోనే భాగ్యం దక్కిందని ప్రశంసలు**

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ ): తెలంగాణకు మరో శాశ్వతకీర్తి లభించబోతున్నది. అయోధ్య రామయ్య ఆలయానికి ద్వారాలు, తలుపులు అందించే మహద్భాగ్యం హైదరాబాద్‌కు దక్కింది. బంగారు పూతతో 18 ప్రధాన ద్వారాలు, 100 తలుపులు అయోధ్య కోసం సర్వాంగసుందరంగా, శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. తమిళనాడుకు చెందిన 70మంది అధికారుల బృందం గతంలో దేశంలోని ప్రముఖ ఆలయాలను సందర్శించి అక్కడి కలప కళాకృతులను పరిశీలించింది. అదే బృందం యాదగిరిగుట్ట ఆలయాన్ని రెండు రోజులపాటు నిశితంగా పరిశీలించింది. ఆలయంలోని కలప కళాకృతులు వారిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. వాటి గురించి ఆరా తీస్తే అవి హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని అనురాధ టింబర్ డిపోలో రూపుదిద్దుకున్నట్టు తేలింది. వెంటనే › 3వ పేజీలో

- అయోధ్యలో 'తెలంగాణ'



అయోధ్య రామమందిరం కోసం హైదరాబాద్‌లో తయారు చేసిన ఓ కళాత్మక ద్వారం

# దరఖాస్తులో డౌట్లెన్నో!

**ఆరు గ్యారెంటీలకు అప్లికేషన్ ఒక్కటేనా.. విడివిడిగానా?**

- ఒక్కో వ్యక్తికి ఒక అప్లికేషనా? కుటుంబానికి ఒక్కటా?
- ఉచిత విద్యుత్తు, 'కౌలురైతు'కూ అప్లయ్ చేయాల్సిందేనా?
- ఇప్పటికే ఆయా శాఖల వద్ద రేషన్‌కార్డు, ఇతర వివరాలు
- అయినప్పటికీ మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిందేనా?
- అప్లికేషన్ తేదీ దగ్గరకొచ్చినా సర్కారు నుంచి రాని స్పష్టత



*ఒక కుటుంబంలోని సభ్యులు ఐదు గ్యారెంటీలకు అర్హులు. అయితే అన్నింటికీ వారందరి నుంచి దరఖాస్తు స్వీకరిస్తారా? అన్ని గ్యారెంటీలను కుటుంబ సభ్యులందరికీ అమలు చేస్తారా? లేదా పరిమితి విధిస్తారా?*

*రాష్ట్రంలోని ఇతర నగరాల్లో సెటిల్ అయిన కుటుంబాలకు సొంతూర్లో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉన్నాయి. కానీ సెటిల్ అయినచోట గ్యాస్‌కనెక్షన్ ఉన్నది. వారికి రూ. 500కే సిలిండర్ వర్తిస్తుందా? లేదా?*

*కొందరి రేషన్‌కార్డు, ఆధార్ సొంతూర్లో ఉండగా హైదరాబాద్, ఇతర ప్రాంతాల్లో ఇంటి స్థలం కొనుగోలు చేశారు. వారు ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకోవచ్చా? చేస్తే ఆ పథకం వర్తిస్తుందా?*

› 2

***ఇలా.. కాంగ్రెస్ సర్కారు అమలు చేయబోయే గ్యారెంటీలపై ప్రజల్లో ఎన్నో సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ నెల 28 నుంచి ప్రజాపాలన పేరిట రాష్ట్ర సర్కారు దరఖాస్తులు స్వీకరించేందుకు సమాయత్తమవుతుండగా ఏ పథకానికి ఎవరు అర్హులో ప్రకటించకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.***



## జీవ వైవిధ్యానికి మరణ శాసనం! › 6

**వ్యవసాయ వర్సిటీ భూముల్లో కొత్త హైకోర్టు నిర్మించే యోచన**

**ప్రభుత్వ నిర్ణయంపై ఆందోళన**

## 'భూమాత' కోసం ఎంపీకి బృందం! › 3

**భూ రికార్డుల డిజిటల్ పోర్టల్‌పై అధ్యయనానికి అధికారులు**

## ఉచిత ప్రయాణానికి 'మహాలక్ష్మి కార్డు' › 3

**టీఎస్ఆర్టీసీ అధికారుల కసరత్తు**